# నివాళం

డి.పి.స్వరూప్

"ప్రొద్దెక్కిపోతున్నా! లేచి నేనుండిపోనూ. రగతప్పుమీసన అలా యాడికింకా పోలేదు." చీకరించుకొంది సీతాలు.

పెరట్లో పడమటివైపు కత్తి పదును పెట్టుకుంటున్న మల్లిగాడికి మాటలు వినబడ్డాయి. విన బడ్డా వినబడనట్టే పరిస్థితిలో లేడువాడు.

"ఏయమ్మ! రేటు పెంచితే పెండావు కాదు మంచి పడుగు తెచ్చావే నువ్వేలా. రెండుగాలు వేసే టప్పటికే సొంసం కనిపించిందే నా యాల! సోంసం." స్వరంలో తేడా లేకుండా ఒడిచేతి బొటన వేలితో కత్తి మొన తడుము కోవటం. పగ బట్టిన త్రాచులా బుస్సన కాటేసింది వాడిమీన.

కెవ్వుమంది సీతాలు.

"అయ్! సుడుమా అని పలుకుతూ మొరుగుతూంటే నీ యేటు వేటే మురిపిస్తావా నెగు. నెగక్కడ" చెంపను చేరిన చెమట్ని కత్తితో తుడుచుకొని సీతాల్ని చీదరించుకొంటూ అడుగు ముందుకు వేశాడు మల్లిగాడు.

చేసేది లేక చీకట్లో కలిసిపోతున్న మల్లిగాడి వేపు చూస్తూ వెక్కి వెక్కి ఏడ్చింది సీతాలు.

దూరంగా జమీందారుగారి మేడ మసక చీకట్లో జుట్టు విరబోసుకొన్న దెయ్యంలా కనబడింది సీతాలుకు.

నలభై యేళ్ళు పైబడిన సీతాలుకు నలభై యేళ్ళంటే నమ్మటం కష్టం. ఇన్నేళ్ళు పైబడ్డా శరీరంలో పట్టువ సన్నగిల్లిందనా! వంట్లో బింకం తగ్గిందనా! అబ్బే! అదేదాద సీతాలుకు. ఆ అందమూ, బింకమూ ఆమెపై పగబట్టి అనుక్షణమూ బుసలు కొడుతున్నాయి. ఎప్పటికప్పుడు ఆపదనుండి బయట పడుతుందో కాని ఏ మూల ఏ ఆపద తనకోసం పొంచి కూర్చున్నదో అనే ఆమె భయం. కావాలని కోరుకున్నా ముదిమి ఆమె చెంత చేరదం లేదు

"ఒక్కర్తెవూ అలా దిగాలుగా కూర్చున్నావేం! అమ్మోడీ!" సీతాలు ఆలోచనల్లోంచి బయటపడింది. ఎదురుగా పాతికేళ్ళ కొడుకు రాముడు. కారి కారి చెంపలపై ఆరిన కన్నీరు కొడుకు కంటబడ్డం ఇష్టం లేక కొంగుతో చాటుగా కళ్ళు తుడుచుకొని. "అ దెవల్లావో నాకేం తెలుస్తాదిరా! నువ్వురా! కూడు తిండువుగాని" అంది.

నిగనిగలాడే నల్ల జీడిగింజ రంగు - కండలు తిరిగిన దండలు - మెలితిప్పిన చిరు మీసాలు - కళ్ళల్లో చిలిపితనం - చూపుల్లో పెంకెతనం - ఇదీ రాముడు. రాముణ్ణి చూసినప్పుడల్లా సీతాలు అనుకొంటుంది - 'నేను ముసల్దాన్ని కాక ముద్దరాల్నా!' అని. ఆమె సమాధానంతో ఏకీభవించని లోకులు ఆమె పాలిట కాకులయ్యారు. ఎన్నాళ్ళని సహించగలదీ కాకిగోల.

మల్లిగాడి కిదేం పట్టడం లేదు. పాతికేళ్ళ క్రిందటి మల్లిగాడికీ, ఈనాటి మల్లిగాడికీ వెతికినా పోలిక లేం కనబడవు. వలచి వలపించుకొని మనువాడాడు సీతాల్ని. ఓ ముద్దయినా, ముచ్చటయినా తీరింది ఆ మూణ్ణాళ్ళే!

నాలుగోనాడు దివాణంలో నౌఖరీ దొరికిందని



పరిగెత్తాడు మల్లిగాడు. వద్దని వారించింది సీతాలు ..."పెద్దోళ్ళకాడ నౌకరీ పేణాలతో చెలగాటం. మన కెందుకు మావా ఆ నౌఖరీలు. మనకి రోజు గడవక పోతుందా ఈ పల్లెలో." సీతాలు మాటలు మల్లిగాడి చెవికెక్కలేదు.

జమీలు తరిగినా ఆహాలు తరగని జమీందారుగారి దివాణంలో పెరటివేపు పశువుల కొట్టాం ఒకటి ఖాళీచేసి కాపురం పెట్టాడు మల్లిగాడు.

అయిష్టతని చేదుమాత్రలా దిగమింగి సుఖ సంతోషాలతో కాలం గడపటం నేర్చుకొంది సీతాలు. అదైనా ఎన్నాళ్ళు! రాముడు కడుపున పడేవరకే. ఆ తరువాత అదీ కరువయింది.

రాముడు భోజనం ముగించి "వస్తానమ్మా!" అంటూ వెనుదిరిగి చూడకుండా వీధిలోకి చక్కాపోయాడు. సీతాలు నిట్టూర్చింది. "ఈణ్ణో ఇంటివాణ్ణి చెయ్యాలి" అనుకొంది మనస్సులో.

ఆకాశమ్మీద అక్కడక్కడ మబ్బు తునకలు చేరాయి. మధ్య మధ్య తారకలు మినుకు మినుకు మంటున్నాయి. నాస్తవాల మబ్బులవెనుక గతాల జ్ఞాపకాలు సీతాలు మనసులోనూ మినుకు మినుకు మంటున్నాయి.

రాముడు పుట్టిన యేడాదిక్కాబోసు తను మొదటిసారిగా జమీందారుగార్ని చూసింది. ఆ రోజు తను తోట్లో కాసిన కాయకసరూ కోసి దివాణానికి తిరిగి వస్తోంది కాలవగట్టుంబడి. అదే గట్టున ఎదురుగా జమీందారుగారూ వెనుక పరివారమూ వస్తున్నారు. అకస్మాత్తుగా చూసిందేమో దూరంగా తప్పుకొనే కాలవ్యవధి లేక పక్కకి ఒదిగి నిలబడింది. జమీందారుగారు విశతంగా నఖశిఖ పర్యంతం చూసి "ఏ వూరే పిల్లా" అన్నారు. సిగ్గుతో కుంచించుకుపోయిన సీతాలు మాట్లాడలేదు.

"మా యాడదే. సీతాలు." వెనకనున్న మల్లిగాడు పరిచయం చేశాడు ముని ముని నవ్వులు నవ్వుకుంటూ.

"అలాగట్రా! ఇన్నాళ్ళూ చెప్పావేకావు." అంటూ భావగర్వితంగా నవ్వేసి చుట్టపొడి దులుపు కుంటూ అడుగు ముందుకు వేశాడు. సిగ్గుతో సగం చచ్చి సీతాలు కొంపచేరింది.

ఆ రాత్రి మల్లిగాడికి దివాణంనుండి కబు రొచ్చింది. జమీందారుగారు బలవంతాన ప్రక్కన కూర్చోపెట్టుకొని స్వయంగా గ్లాసందించారు. మొదట్లో మొహమాటపడ్డా ఇలాటివి మల్లిగాడికి అలవాటైపోయాయి. అందుకే అలవాటుగా— "ఎవడితల దొరా! సెప్పండి. నిటికెలమీనదెచ్చి మీ పాదాలముందు పారేస్తాను" అన్నాడు.

"అబ్బే! అంత పెద్దపనికాదు"అన్నారు జమీందారుగారు చిరునవ్వు నవ్వుతూ.

"........."

"మరేంలేదు. రేపు మన చిన్న జమీందారు బాబు పుట్టినరోజు. అన్ని యేర్పాట్లు సవ్యంగానే జరిగాయనుకో. అయినా మరోమారు నువ్వెళ్ళి మేళాన్ని కాస్త త్వరగా రమ్మని చెప్పిరావాలి." అంతే. మిగతాదంతా మల్లిగాడి కర్థమైపోతుంది. మేళావిరుండవలసిన హంగులన్నీ వాడికి తెలుసు. రాత్రికి రాత్రి పయనమయ్యాడు మల్లిగాడు.

దివాణానికెళ్ళిన మగడు ఎంతకీ రాక దిగాలుగా కూర్చుంది సీతాలు. రేయి సగం జరిగింది. కూర్చొని కునికిపాట్లు పడుతున్న సీతాలుకు తలుపు చప్పుడుతో మెలకువ వచ్చింది.

తలుపు తీసిన గాలివాలుకు గుడ్డిదీపం కాస్తా ఘుప్పుమని ఆరిపోయింది. మరల తలుపు మూసిన చప్పుడు. ఆపైన దరిజేరుతున్న అడుగుల సవ్వడి.

"ఏం మావా! ఏం కొంప మునిగిందని అర్ధ రేతిరి కబురు" సమాధానం లేదు. సమాధానం వస్తుందని ఆమె ఆశించనూలేదు. — "పోన్లే! పడుకో" అంటూ మంచం చూపించి తాను చాప మీద నడుం వాల్చింది.

మంచాన్ని వదలి తనపక్క జేరుతున్న మల్లిగాణ్ణి చూసి కించిదాశ్చర్యపోయింది. అంతకుమించి అనుమానమూ పడింది. ఏమైనా కలసివచ్చిన కాలాన్ని ఆమె వృధా చేయదలచుకోలేదు. అప్యా యంగా తనచేతి నాతని కురుల్లోనికి పోనిచ్చింది. అంతే! కెవ్వుమంది.

మరేమో మాట్లాడబోయిన ఆమెనోటికి బలమైన చేయి అడ్డుపడింది. అంతకన్నా బలంతో చేతిని దూరంగానెట్టి- "ఎవడవురా! దొంగసచ్చినోడా. దొంగలా నా కొంప జేరావేరా! ఏబతుక్కూలా" అంటూ శాపనార్థాలుపెడుతూ ఏడుస్తోంది.

"సీతాలూ!" పరిసరాలు ప్రతిధ్వనించాయి.

"ఎవరో తెలిసే మాట్లాడుతున్నావా!"

"ఆ! తమరా, క్షమించండి."

"— మా కోరిక తీరిస్తే."

"ప్రభువులు తమకిది తగదు."

"తగదనిచెప్పే తాహతు నీకులేదు. అనవస రంగా మమ్మల్ని కవ్వించకు."

"అదే నేనూ మనవి చేస్తున్నాను."

"ఆయ్! ఎంత పొగరు" సీతాలు చెంప ఛెళ్ళు మంది. ఉత్తర క్షణంలో జమీందారుగారు దవడ సరిజేసుకొని బైటపడి భవంతి వైపు కసిగా నడిచి వెళ్ళిపోయారు. నాటనుండి ఆయన పగబట్టినత్రాచే అయ్యారు. ఒక్కసారిగా సీతాలుప్రాణం తీయడం ఆయన అభిమతం కాదు, ఆ అందాన్ని చేజేతులా నాశనం చేయడం గిట్టదాయనకు. ఆఘ్రాణించి, ఆస్వాదించి, అనుభవించిన పిమ్మటే అంతం చేయాలన్న దాయన ఆశయం.

ఆ ఆశయసిద్ధి కోసం మల్లిగాడ్ని ఎంతగానో ఉపయోగించుకొన్నారు జమీందారుగారు. నయాన భయాన బెదిరించాడు సీతాల్ని. అరచేతిలో స్వర్గం చూపించాడు, కాదంటే నరకం అనుభవిస్తావన్నాడు అన్నిటికీ తెగించిందామె.

ఇదొక్కటేకాదు-ఇంకా ఎన్నో,ఎన్నెన్నోనాగులు విషనాగులు, పగబట్టిన కోడెత్రాచులు సీతాల్ని కాటెయ్యాలని పొంచి పొంచి సమయం కోసం కాసుక్కూర్చున్నాయి, ఇన్నిటినీ మించి సీతాలుకు

---

## మతిమరుపు మావయ్య

తన ఇంటిదగ్గరలోనే వున్న మంగలి షాపులో గడ్డంచేయించుకుంటున్నాడొకతను. ఇంతలో బయటపెద్ద గందరగోళం బయలు దేరింది. "రంగనాధం యిల్లుకాలిపోతున్న" దంటూ జనం పరిగెడుతున్నారు. గడ్డం చేయించుకునే ఆసామి సగంచేసిన గడ్డంతో గుండెలు బాదుకుంటూ, తనయిల్లు కాలి పోతున్నదంటూ ఇంటివైపు పరిగెత్తాడు. ఆశ్చర్యం! తనయిల్లు కాలటంలేదు. సురక్షితంగా వుంది. అప్పుడు అతనికి గుర్తుకు వచ్చింది తనపేరు రంగనాధం కాదు గుర్నాధం అని.

---

ఒకటి ఆశ్చర్యమైంది. నిన్నకాక మొన్న తనకళ్ళెదుటతలయెత్తిన పిల్లత్రాచు - చిన్న జమీందారు గారు రాముడితోటివాడు-తనకి రాయబారంపంపాడు. ఏడవలేక నవ్వింది సీతాలు. అర్థం తెలియక బిత్తర పోయాడు పాతికేళ్ళ రాముడు. కష్టాల్ని కథగా మార్చి చెప్పింది సీతాలు. కథని వాస్తవికతగా మార్చుకొని విషయం గ్రహించాడు రాముడు. మనసులోనే ప్రతిజ్ఞ పూనాడు చిన్న జమీందారు ఆటలు కట్టించాలని.

మల్లిగాడు పరోక్షంగా రాముణ్ణి గదమాయించాడు అనవసర విషయాల్లో తలగచేసుకోవద్దని. ఖాతరుచేయకపోగా దివాణం నౌకరీ వదలి రమ్మని తిరిగి కబురు పంపాడు రాముడు.

చిన్న జమీందారుగారి మనసు పసిగట్టిన పెద్ద జమీందారుగారు దూరం ఆలోచించి ఒడుపుగా వలవిసిరారు. వలలో చిక్కింది - స్వయానా మాణిక్యాలు.అంటే రాముడికి మనసిచ్చి మనువాడబోయే మాణిక్యం. రాముడి ఆరో ప్రాణం మాణిక్యం.

మాణిక్యాన్ని మచ్చికచేసుకొని మనసు తీర్చు కుందామనుకున్న చిన్న జమీందారుకు కళ్ళెర్ర జేస్తూ రాముడు ఎదురు నిలిచాడు.

"మరో మారు కంట బడ్డావో మక్కెలిరగ దంతాను ఖాగర్త!" రాముడిహూంకరింపుకు బెదిరి పోయిన చిన్న జమీందారు రాముడిపై పగబట్టాడు.

* * *

చీకిరాత్రి నింగి క్రింద నక్షత్రాల నీడలో మల్లిగాడి అడుగులు తడబడుతున్నాయి. మత్తెక్కిన మనసు కర్తవ్యాన్ని పదే పదే గుర్తుచేస్తోంది. చేతిలో పట్టిన పిడిబాకు ఉండుండి తళుక్కున మెరుస్తోంది.

పడమటి కొండల వెనుక మేఘం ఘర్జించింది. తూరుపు కొండమీద మెరుపు మెరిసి మాయ మయ్యింది.

త్రుళ్ళిపడి రాముణ్ణి పెనవేసుకొన్నది మాణిక్యం ..."మావా! ఇంకా ఎన్నాళ్ళీ కష్టాలూ, కార్పణ్యాలూ. నాకెందుకో భయంగా వుంది. దివాణం వదిలి దూరంగా ఎక్కడైనా పోదాం!" ఎటో చూస్తూ మౌనంగా ఉండిపోయాడు రాముడు.

గాలికి వాన తోడై గాలివాన ప్రారంభమైంది. కుంభవృష్టిగా కురుస్తోంది. వాతావరణం బీభత్సంగా వుంది. మసక చీకట్లలో మట్టిచెట్లు జడల దెయ్యాల్లా గాలిలో ఊగిపోతున్నాయి. కీచురాళ్ళ రొద, బావురు కప్పల బెకబెకలు మరింత బెదర గొట్టాయి మాణిక్యాన్ని. అంతలోనే తూరుపు కొండమీద తటుక్కున మెరిసింది. "కెవ్వు"మన్నది మాణిక్యం! "అమ్మా!" అన్న ఆర్తనాదం మేఘ గర్జనలో కలిసిపోయింది.

త్రుళ్ళిపడి లేచింది సీతాలు. ఎప్పుడో బయటి కెళ్ళిన మల్లిగాడు యింకా పత్తాలేదు. కళ్లుతుడుచుకొంది. కన్ను మూసినా కునుకు రావడంలేదు. అలాగే గోడకి జేర్లబడి గుమ్మంవైపు ఆశగా చూస్తోంది.

ఎక్కడో తొలికోడి కూసినవేళ తలుపు కిర్రుమంది. "హమ్మమ్మ" అనుకొంది సీతాలు. మల్లిగాడు తడబడ్తూ లోనికడుగు పెట్టాడు. చేతులన్నీ రక్తసిక్తాలయ్యాయి. మనిషి తూలిపోతున్నాడు.

"కెవ్వు!"మంది సీతాలు.

"లేదే సీతాలూ! నీమీద యాన. సత్తెపెమాణంగా సెబుతున్నా! తెలిసి- సంపుతానా రావుణ్ణి! ఆ!..." మైకం వదలక మల్లిగాడు ఏమిటేమిటో చెప్పుకుపోతున్నాడు.

★